క్లుప్తంగా

దహన సంస్కారాలకు ఆర్థికసాయం



నగదు అందిస్తున్న సేవా సమితి సభ్యులు

చొప్పదండి: పట్టణంలో నిరుపేద కుటుంబాలకు చెందినవారు మృతిచెందితే దహన సంస్కారాలకు ఆర్థికసాయం చేస్తూ రామకృష్ణ సేవా సమితి చొప్పదండి మండలశాఖ దాతృత్వం చాటుకుంటుంది. వారం రోజుల వ్యవధిలో మూడు కుటుంబాలకు రూ.17 వేలు, నిత్యావసర సరుకులు అందజేశారు. దాతల సాయంతో నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. రామకృష్ణ పరమహంస ఆశీస్సులు, వివేకానంద బోధనలు, రచనల స్ఫూర్తితో సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో సమితి అధ్యక్షుడు కొక్కుల కనుకయ్య, కార్యదర్శి సిరిపురం గంగారాం, సభ్యులు దూస రామస్వామి, గుండేటి చిరంజీవి, జగన్, తాళ్లపల్లి గంగయ్య పాల్గొన్నారు.

స్టాక్ పాయింట్లు ఏర్పాటు చేస్తాం



సమావేశంలో బోర్డు సభ్యులు

చొప్పదండి: కర్షక రైతు ఉత్పత్తిదారుల సహకార సంఘం ఆధ్వర్యంలో ఎరువుల విక్రయానికి మరిన్ని కొత్త స్టాక్ పాయింట్లు ఏర్పాటు చేయనున్నామని చైర్మన్ వెల్మ ఎవన్‌రెడ్డి తెలిపారు. పట్టణంలోని సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో డైరెక్టర్లు పలు తీర్మానాలు చేశారు. కొత్త సభ్యత్వాలు పెంచి సంఘాన్ని బలోపేతం చేస్తామని, వచ్చే సీజన్‌లో మొక్కజొన్న వ్యాపారం చేయాలని తీర్మానించామని, గోడౌన్ ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. సేఫ్ ఫుడ్ ఫెడరేషన్ చైర్మన్‌గా నియమితులైన రాజారెడ్డిని సంస్థలో డైరెక్టర్‌గా ఆహ్వానించినట్లు తెలిపారు. సమావేశంలో సీఎస్ఈ ప్రతినిధులు రమేశ్, సత్యపాల్, రాజేశ్, సంస్థ డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

వాటర్ ప్లాంట్ బహూకరణ



ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న హెచ్ఎం, టీచర్లు

రామడుగు: మండలంలోని వెలిచాల జిల్లా పరిషత్‌లో పని చేస్తున్న ఉపాధ్యాయుడు గుడిపాటి శ్రీనివాస్‌రెడ్డి తల్లి జ్ఞాపకార్థం స్కూల్‌కు మినీ వాటర్ ప్లాంట్ బహూకరించారు. హెచ్ఎం పద్మలతాదేవి సోమవారం ప్లాంట్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో రాగిజావ నోడల్ అధికారి కన్నం రమేశ్, టీచర్లు శ్రీనివాస్‌రెడ్డి, సుజాత, రామస్వామి, అలీ, మల్లేశం, దత్తాత్రేయ శర్మ, రమణారెడ్డి, సజిత, సదానందం, వెంకటేశ్ పాల్గొన్నారు.

డెయిరీ ఎదుట సీపీఐ నాయకులు నిరసన



నిరసన తెలుపుతున్న సీపీఐ నాయకులు

గన్నేరువరం: మండలంలోని పాడి రైతులు డెయిరీల దోపిడీతో నష్టపోతున్నారని సీపీఐ నాయకులు అన్నారు. మండల కేంద్రంలోని డెయిరీ ఎదుట సోమవారం నిరసన తెలిపారు. అడ్డగోలుగా దోపిడీకి పాల్పడుతున్న డెయిరీ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలన్నారు. లీటర్‌కు తక్కువ ధర చెల్లిస్తున్నారని, ఆ డబ్బులు పశువుల దాణా ఖర్చులకు సరిపోవడం లేదన్నారు. రైతుల నుంచి సేకరించిన పాలను అధిక ధరకు విక్రయించుకుంటూ వందల కోట్ల వ్యాపారం చేస్తున్నారని, పాడి సహకార సంఘాల పేరుతో రైతులను మోసం చేస్తున్నారని, లీటరు పాలు రూ. 80 విక్రయిస్తున్న డెయిరీ నిర్వాహకులు రైతులకు రూ.75 చెల్లించాలని డిమాండ్ చేశారు. లేదంటే పాల సేకరణ కేంద్రాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి అంజిరెడ్డి, సహాయ కార్యదర్శి శ్రీశైలం, కోశాధికారి గర్శకుర్తి శ్రీనివాస్, నాయకులు మొలుగూరి ఆంజనేయులు, బోయిని మల్లయ్య, కూన మల్లయ్య, పిప్పల్ల కనకయ్య పాల్గొన్నారు.

నోట్‌బుక్స్ పంపిణీ

వీణవంక: మండలంలోని నర్సింగాపూర్ గ్రామంలో సోమవారం శ్రీహరిహర క్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు రూ.30 వేల విలువ చేసే నోట్‌బుక్స్, అంగన్‌వాడీ పిల్లలకు స్కూల్ బ్యాగ్స్, విద్యా సామగ్రి పంపిణీ చేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

జననేతకు ఘన నివాళి

మానకొండూర్: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతిని సోమవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించి ఆయన చేసిన సేవలను నాయకులు కొనియాడారు. కార్యక్రమంలో సాయిరి దేవయ్య, గసికంటి సంపత్, రామిడి తిరుమల్‌రెడ్డి, వరహాల చారీ, కోండ్ర సంపత్, దూలం దేవేంద్ర, గోపు శ్రీనివాస్‌రెడ్డి, మడుపు ప్రేమ్‌కుమార్, గోశెట్టి సత్యనారాయణ, ఎడ్ల అశోక్ పాల్గొన్నారు.

చిగురుమామిడి: మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. 104, 108 వాహనాలను ప్రవేశపెట్టి ప్రజల ప్రాణాలను కాపాడిన ఘనత వైఎస్సార్‌కే దక్కిందని కొనియాడారు. డీసీసీ ప్రధానకార్యదర్శి చిటుమల్ల రవీందర్, జిల్లా అధికార ప్రతినిధి ఐరెడ్డి సత్యనారాయణరెడ్డి, మహిళా విభాగం జిల్లా నాయకులు భారతీదేవి, మండల ఉపాధ్యక్షుడు ఠాకూర్ నరేందర్ సింగ్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు షాబుద్దిన్, నాయకులు యాదగిరి, బోయిని వేణుగోపాల్, గట్టు ప్రశాంత్, సంతోష్, రాణాప్రతాప్‌సింగ్, బోయిని వంశీకృష్ణ, మాజీ సర్పంచ్‌లు శ్రీమూర్తి రమేశ్, పిట్టల రజిత పాల్గొన్నారు.

గన్నేరువరం: మండలకేంద్రం కాంగ్రెస్ పార్టీ నాయకులు వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. గ్రామశాఖ అధ్యక్షుడు చింతల శ్రీధర్‌రెడ్డి, సీపీఐ మండల కార్యదర్శి కాంతాల అంజిరెడ్డి, నల్లా చంద్రారెడ్డి, కూన కొమురయ్య, కవ్వంపల్లి రాజయ్య, బుర్ర తిరుపతి, పాకాల పర్శరాములు, అజయ్, శ్రీకాంత్‌గౌడ్, ప్రశాంత్, మీసం రాములు, న్యాత రమేష్, శ్రీనివాస్, రంగవేని వీరయ్య, శంకరయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

హుజూరాబాద్: మున్సిపాలిటీ పరిధిలోని బోర్నపల్లిలో హుజూరాబాద్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకులు వైస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అన్నివర్గాల ప్రజల కోసం చేసిన సేవలను స్మరించుకున్నారు. అనంతరం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోటుబుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. నాయకులు టేకుల శ్రవన్, పర్లపెల్లి నాగరాజు, జంగ అనిల్, చల్లూరి విష్ణువర్ధన్, ముక్క రవితేజ, సాయితేజ, నాగరాజు, అజయ్, శ్రీధర్, కార్తికేయ పాల్గొన్నారు. పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నాయకులు వైఎస్సార్ జయంతి నిర్వహించి ఆయన సేవలను స్మరించుకున్నారు.

జమ్మికుంట: పట్టణంలోని గాంధీచౌక్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మొలుగూరి సదయ్య మాట్లాడుతూ... ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారని, ఆయన ఆశయాలను కొనసాగిస్తామన్నారు. సాయబ్ హుస్సేన్‌తోపాటు నాయకులు పాల్గొన్నారు.

ఇల్లందకుంట: మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు వైఎస్సార్ జయంతి నిర్వహించారు.

సైదాపూర్: మండల కేంద్రంలో నాయకులు వైఎస్సార్ జయంతి నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు సుధాకర్, రవీందర్‌రావు, ఎర్రల శ్రీనివాస్, రాజు, శ్రీనివాస్, వెంకటేశ్వర్‌రావు, యాదగిరి, శేఖర్, మహేందర్‌రెడ్డి, రాహుల్ పాల్గొన్నారు.

చొప్పదండి: మండలంలోని ఆర్నకొండలో కాంగ్రెస్ ఎస్సీ సెల్ గ్రామ అధ్యక్షుడు సోమిడి శ్రీనివాస్ ఆధ్వర్యంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి నిర్వహించారు. రైతాంగానికి వైఎస్ఆర్ చేసిన సేవలను కొనియాడారు. గ్రామ అధ్యక్షుడు ఎల్లాల ఆదిరెడ్డి, మచ్చ రమేశ్, జక్కుల అనిల్ కుమార్, ఎల్లాల సంతోశ్‌రెడ్డి, పిట్ట కనుకయ్య, అరుణ్, జనార్దన్, రాజశేఖర్ రెడ్డి, గంగారాం, రమేశ్, రాములు, ప్రేమ్ పాల్గొన్నారు.



హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైఎస్సార్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న నాయకులు



హుజూరాబాద్: బోర్నపల్లిలో వైఎస్సార్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న యువజన కాంగ్రెస్ నాయకులు



చొప్పదండి: ఆర్నకొండలో వైఎస్సార్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



మానకొండూర్‌లో...



గన్నేరువరంలో...



జమ్మికుంటలో నివాళి అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



ఇల్లందకుంటలో...

ప్రజాసేవ అదృష్టంగా భావించాలి



శంకరపట్నం: ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో మాజీ జెడ్పీటీసీ, ఎంపీటీసీలకు సన్మానం

మానకొండూర్: ప్రజాసేవ అదృష్టంగా భావించాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు అన్నారు. పార్టీకి చెందిన మాజీ జెడ్పీటీసీ తాళ్లపల్లి శేఖర్‌గౌడ్, ఎంపీటీసీలకు సోమవారం మానకొండూర్‌లో వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రజా ప్రతినిధులుగా ఐదేళ్ల సేవలు అందించినందుకు అభినందించారు. మహిళలు రాజకీయాల్లోకి వచ్చేవారు కాదు కానీ ఇప్పుడు మహిళలు బాగా రాణిస్తున్నారని, భవిష్యత్తులో బీఆర్ఎస్ కోసం పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో నా యకులు యాదగిరి, ఉప సర్పంచ్ మురళి, మధు, శ్రీనివాస్, బొల్లం శ్రీనివాస్, ఎరుకల శ్రీనివాస్‌గౌడ్, రేణుక పాల్గొన్నారు.

శంకరపట్నం: మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం ఇటీవల పదవీకాలం ముగిసిన జెడ్పీటీసీ, ఎంపీటీసీల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీ సరోజనను అధికారులు, నా యకులు ఘనంగా సన్మానించారు. అనంతరం ఎంపీటీసీలను సన్మానించారు. ఈకార్యక్రమంలో మాజీ జెడ్పీటీసి బత్తిని శ్రీనివాస్‌గౌడ్, ఎంపీడీఓ శ్రీవాణి, ఎంపీఓ బషీరొద్దీన్, సిబ్బంది శ్రీధర్, సదాశివరెడ్డి, తిరుపతి, కార్యదర్శులు పాల్గొన్నారు.



మానకొండూర్: జెడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యులను సన్మానిస్తున్న జీవీ రామకృష్ణారావు

విద్యార్థులకు అభినందన

గన్నేరువరం: బాసర ట్రిపుల్‌ఐటీలో సీటు సాధించిన జంగపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను సోమవారం హెచ్ఎం శారద ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు అభినందించారు. మాదాపూర్, హన్మాజిపల్లె గ్రామాలకు చెందిన మాడుగుల రుచిత, బొడ్డు అమూల్య మొదటి జాబితలోనే సీటు సాధించి పాఠశాలకు మంచి గుర్తింపు తీసుకురావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు, తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఉన్నత చదువులతో మరింత ముందుకెళ్లాలని ఆకాంక్షించారు.



జేఎల్ ఫలితాల్లో 4వ ర్యాంకు



రామడుగు: మండలంలోని గోపాల్‌రావుపేట గ్రామానికి చెందిన ఎడవెల్లి కిషన్‌రెడ్డి అరుణ దంపతుల కూతురు అంజలిరెడ్డి టీఎస్‌పీఎస్‌సీ సోమవారం సాయంత్రం విడుదల చేసిన జూనియర్ లెక్చరర్ ఫలితాల్లో ఇంగ్లిష్‌లో రాష్ట్రస్థాయిలో 4వ ర్యాంకు సాధించింది. గతంలో అంజలి గురుకుల జేఎల్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో 1వ ర్యాంకు సాధించింది. అంజలిని పలువురు అభినందించారు.

గాన కోకిల అవార్డుకు రేణికుంట అజయ్ ఎంపిక



రామడుగు: మండలంలోని గోపాల్‌రావుపేట గ్రామానికి చెందిన మల్టీ టాలెంటెడ్ కళాకారుడు రేణికుంట అజయ్ తెలంగాణ గాన కోకిల అవార్డుకు ఎంపికయ్యాడు. 12న కరీంనగర్ ప్రెస్‌భవన్‌లో అవార్డు అందజేస్తామని ఉత్తర తెలంగాణ పీపుల్స్ మూమెంట్ సంస్థ వ్యవస్థాపక అధ్యక్ష, కార్యదర్శులు మేకల చంద్రశేఖర్‌యాదవ్, ముక్కెర సంపత్ తెలిపారు. అజయ్‌కి అవార్డు రావడం పట్ల పలువురు ప్రజాప్రతినిధులు , కళాకారులు అభినందించారు.

నేడు రైతు నేస్తం

హుజూరాబాద్‌రూరల్: పట్టణ శివారులోని దమ్మక్కపేట రైతువేదికలో మంగళవారం రైతు నేస్తం కార్యక్రమం నిర్వహించనున్నామని మండల వ్యవసాయాధికారి చందుపట్ల సునీల్‌కుమార్ సోమవారం ప్రకటనలో తెలిపారు వానాకాలం వరిలో స్వల్పకాలిక రకాల సాగుపై రైతు గంగారెడ్డి అనుభవాలు, శాస్త్రవేత్త గోన్యానాయర్ సూచనలు, కలుపు యజమాన్యంపై శాస్త్రవేత్త డాక్టర్ మాధవి సూచనలు, సలహాలు ఇస్తారని, రైతులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

చదువుతోనే ఉజ్వల భవిష్యత్

మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి



విద్యార్థులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి

మానకొండూర్: విద్యార్థులను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దాలని మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఉపాధ్యాయులకు సూచించారు. మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలను సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఏ పాఠం బోధించారో ఆ పాఠం బోర్డుపై రాయాలని ఓ విద్యార్థిని అడగ్గా తడబడ్డాడు. ఉపాధ్యాయులు బోధన చేయడమే కాదు పిల్లలు ఏ మేర గుర్తు పెట్టుకుంటున్నారో చూడాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామాల్లో పేద కుటుంబాల పి ల్లలు ప్రభుత్వ బడులకు వస్తారని, డబ్బు ఉన్నవారు ప్రైవేటు స్కూళ్లలో చదివిస్తారని అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్, అబ్దుల్ కలాం, బాబు జగ్జీవన్‌రామ్ లాగా పిల్లలు ఎదిగేలా చూడాలన్నారు. విద్యార్థులు బాగా చదవాలని మంచి మార్కులు సాధించాలని, చదువుతోనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారీ, నాయకులు గోశెట్టి సత్యనారాయణ, గసికంటి సంపత్, వరహాల చారి, కోండ్ర సురేశ్, రమేశ్ పాల్గొన్నారు.

సన్మానం



రామడుగు: మండలంలోని వెదిర అంగన్‌వాడీ కేంద్రంలో ఆయాగా పనిచేసి ఉద్యోగవిరమణ పొందిన దుద్యాల మల్లమ్మను సోమవారం అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు శాలువాలు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు వంచ భాగ్యరాణి, పద్మ, తొరికొండ సునీత, విజయ, గౌతమి, శ్వేత పాల్గొన్నారు.

వైద్యశిబిరం



ఇల్లందకుంట: మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని శ్రీరామసాయి చారిటబుల్ ట్రస్ట్‌లోని వృద్ధులకు సోమవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. బీపీ, షుగర్ పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. సీజనల్ వ్యాధుల బారిన పడకుండా పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో సీహెచ్ఓ శ్యామల, ఏఎన్ఎం సునీత, ఆశా, తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

శంకరపట్నం: మండలంలోని కొత్తగట్టు గ్రామానికి చెందిన పల్లె రజిత(47) చికిత్స పొందుతూ సోమవారం మృతిచెందినట్టు గ్రామస్తులు తెలిపారు. ఈ నెల 5న వ్యవసాయ పొలం వద్దకు వెళ్లి కొత్తగట్టు శివారులో కరీంనగర్ -వరంగల్ రోడ్డు పక్కన నిల్చుంది. కరీంనగర్ నుంచి వరంగల్ వైపు వెళ్తున్న కారు ఢీకొట్టింది. ప్రమాదంలో తీవ్ర గాయాలు కాగా 108 వాహనంలో వరంగల్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందిందని వివరించారు.

రేషన్ బియ్యం స్వాధీనం

జమ్మికుంట: మండలంలోని బిజిగిరషరీఫ్ గ్రామంలో ఆటోట్రాలీలో అక్రమంగా తరలిస్తున్న 38 క్వింటాళ్ల రేషన్ బియ్యం స్వాధీనం చేసుకుని సోమవారం ఇద్దరిపై కేసు నమోదు చేశామని టౌన్ సీఐ వరంగంటి రవి తెలిపారు. పట్టణంలోని మోత్కుల గూడెం గ్రామానికి చెందిన తూర్పటి సాయిలు చెప్పినవిధంగా ఆటోట్రాలీలో మేకమల్ల స్వర్ణాకర్ ఆదివారం అర్ధరాత్రి అక్రమంగా రేషన్ బియ్యన్ని తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నారని దర్యాప్తు చేస్తున్నామని వివరించారు.

రేణిగుంట టోల్‌ప్లాజా వద్ద ...

తిమ్మాపూర్: మండలంలోని రేణిగుంట టోల్‌ప్లాజా వద్ద రెండు లారీల్లో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని తిమ్మాపూర్ సీఐ స్వామి, ఎల్ఎండీ ఎస్సై చేరాలు సోమవారం సాయంత్రం స్వాధీనం చేసుకున్నారు. పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం నరసింహులపల్లి నుంచి గజ్వేల్‌కు తరలిస్తుండగా పక్కా సమాచారంతో పోలీసులు తనిఖీ చేసి 452.30 క్వింటాళ్ల రేషన్ బియ్యం స్వాధీనం చేసుకున్నామని, బియ్యం విలువ రూ.11 లక్షలు ఉంటుందని సివిల్ సప్లయ్ అధికారులు తెలిపారు. వాటిని సీజ్ చేసి కరీంనగర్‌లోని ఎంఎల్ఎస్ గోదాంకు తరలించినట్లు సివిల్ సప్లయ్ డీటీ వేణుగోపాల్, ఇన్‌స్పెక్టర్ పెట్టం శ్రీనివాస్ తెలిపారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

జమ్మికుంట: అక్రమంగా తరలిస్తున్న నాలుగు ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని సోమవారం కేసు నమోదు చేసినట్లు టౌన్ సీఐ వరంగంటి రవి తెలిపారు.మండలంలోని విలాసాగర్ గ్రామానికి చెందిన గరిగంటి సంపత్, గెల్లు రాజయ్య, రాజపల్లి శ్రీకాంత్, వేల్పుల ఓదేలు ట్రాకర్ల ద్వారా ఇసుక తరలిస్తున్న క్రమంలో మున్సిపల్ పరిధి ధర్మారం వద్ద పోలీసులు పట్టుకున్నారని వివరించారు.

విద్యార్థులకు భోజనం

శంకరపట్నం: మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజన నిర్వాహకులు సోమవారం పరమాన్నం వడ్డించారు. విద్యార్థులు ఆరోగ్యవంతంగా ఉండాలని బెల్లంతో కూడిన అన్నం వడ్డించామని ఉపాధ్యాయులు చెప్పారు.

సంక్షిప్త వార్తలు

▲ **సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేయండి**

జమ్మికుంట: మున్సిపల్ పరిధి కేశవపురంలోని శ్రీవిద్యారణ్య ఆవాస విద్యాలయం కమిటీ సభ్యులు, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్‌ను సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. 47 సంవత్సరాలుగా విద్యాలయంలో సంస్కృతి సంప్రదాయాలు, విలువలతో కూడిన విద్య అందిస్తున్నామని, విద్యాలయానికి సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని కోరగా కృషి చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు.

▲ **తహసీల్దార్‌కు ఫిర్యాదు**

చిగురుమామిడి: ఉమ్మడి రాష్ట్రంలోని అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం గొల్లకుర్మలకు భూమి కేటాయించగా వేరే కులస్తులు ఆక్రమణకు ప్రయత్నిస్తున్నారని మండలంలోని రామంచ గ్రామ కుర్మకులస్తులు తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. రామంచ గ్రామ శివారులోని సర్వేనంబర్ 455బీ93లో నాటి ప్రభుత్వం మూగజీవాలకు మేతకోసం పదెకరాలు కేటాయించిందని ఆ స్థలం సమాధులు, శ్మశాన వాటికకు వినియోగిస్తున్నట్లు కుర్మసంఘం నాయకులు తెలిపారు. వాటిని ధ్వంసం చేసి వేరే కులస్తులు ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు.

▲ **నియామకం**

సైదాపూర్: మండలంలోని బొమ్మకల్ గ్రామ యాదవ సంఘం అధ్యక్షుడిగా మాజీ ఎంపీటీసీ ఒజ్జ కొమురయ్యయాదవ్ సోమవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యదర్శిగా ప్రవీణ్‌యాదవ్, ఉపాధ్యక్షుడిగా చిలివేరు అనిల్, సభ్యులుగా రాజు, పద్మ, కొమురమ్మ, రాజును ఎన్నుకున్నారు.

▲ **స్కూల్‌ను పునఃప్రారంభించాలి**

గన్నేరువరం: మండలంలోని గునుకులకొండాపూర్ గ్రామ పంచాయతీ శివారు చొక్కాలపల్లెల్లో ప్రభుత్వ పాఠశాలను పునః ప్రారంభించాలని బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు న్యాలపట్ల శంకర్ ప్రభుత్వం, అధికారులను కోరారు. సోమవారం గ్రామంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు.

ఎల్‌వోసీ అందజేత

శంకరపట్నం: మండలంలోని ముత్తారం గ్రామానికి చెందిన విజయ్‌కుమార్ అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ప్రభుత్వం నుంచి రూ.2.5 లక్షల ఎల్‌వోసీ మంజూరు చేయించారు. సోమవారం పార్టీ మండల అధ్యక్షుడు బసవయ్య కుటుంబ సభ్యులకు ఎల్‌వోసీ అందజేశారు.

▲ **మృతుడి కుటుంబానికి పరామర్శ**

హుజూరాబాద్‌రూరల్: మండలంలోని పెద్దపాపయ్యపల్లి మాజీ ఎంపీటీసీ వైద్యుల శిరీష తండ్రి ముకుందరెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. ఆయన కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ వొడితెల ప్రణవ్ సోమవారం పరామర్శించారు.

▲ **వృక్షాన్ని తొలగిస్తాం...**

రామడుగు: మండలంలోని గోపాల్‌రావుపేట గ్రామంలో మార్కెట్ నిర్వహించే రహదారి పక్కన ప్రమాదకరంగా ఉన్నభారీ వృక్షాన్ని తొలగిస్తామని ఎంపీవో, గోపాల్‌రావుపేట గ్రామ ప్రత్యేకాధికారి రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. 'సాక్షి'లో సోమవారం ప్రచురితమైన ప్రమాదకరంగా భారీ వృక్షం కథనానికి స్పందించారు. ప్రమాదకరంగా ఉన్న చెట్టును పరిశీలించారు. చెట్టును తొలగించాలంటే విద్యుత్ వైర్ల సమస్య ఉందని, విద్యుత్ అధికారులు అనుమతి తీసుకొని త్వరలో చెట్టును తొలగిస్తామని 'సాక్షి'కి తెలిపారు.

▲ **రోడ్డును బాగు చేశారూ...**

రామడుగు: మండలంలోని గ్రావిటీ కాలువ సమీపంలో రామడుగు -గోపాల్‌రావుపేట ప్రధాన రహదారిపై ఏర్పడిన భారీ గుంతను అధికారులు పూడ్చివేయించారు. 'సాక్షి'లో సోమవారం ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించి రోడ్డును బాగు చేయడంతో వాహనదారులు, ప్రయాణికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

▲ **పూర్వవిద్యార్థుల ఆర్థిక సాయం**

మానకొండూర్‌రూరల్: మండల కేంద్రానికి చెందిన 2003 పదో తరగతి విద్యార్థులు స్నేహితుడి కుటుంబానికి అండగా నిలిచారు. బ్లడ్‌క్యాన్సర్‌తో మృతిచెందిన స్నేహితుడు చెంచు కుమారస్వామి కూతురి పేరుపై సోమవారం రూ.50 వేలు పోస్టాఫీస్‌లో జమచేశారు. అనంతరం ఫిక్స్‌డ్ బాండ్‌ను కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో బోడ అశోక్, ఎండీ హకీం, బి.శ్రీధర్, యు. రాంకుమార్, హెచ్ స్వామి, ఆర్ లక్ష్మణ్, బి. శ్రీకాంత్, టి. రాకేశ్, రమేశ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

▲ **పేద కుటుంబాలకు ఆర్థికసాయం**

హుజూరాబాద్‌రూరల్: మండలంలోని కాట్రపల్లి గ్రామంలో ఇటీవల వేర్వేరు కారణాలతో మృతిచెందినవారి కుటుంబ సభ్యులకు టీఆర్వీఎస్ జిల్లా కో కన్వీనర్ చిలుకమారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సంఘం రాష్ట్ర నాయకులు సోమవారం ఆర్థికసాయం అందించారు. కోమటి రాజేశ్వరికి, కనకమ్మకు, సబ్బని లక్ష్మీకి రూ.5 వేల చొప్పున అందజేశారు.

▲ **కామర్స్ ఫ్యాకల్టీ ఫోరం సమావేశం**

జమ్మికుంట: నిత్య జీవితంలో కామర్స్‌కు ప్రాముఖ్యత ఉంటుందని కామర్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ బల్లూరి మహేందర్‌రావు అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం కామర్స్ ఫ్యాకల్టీ ఫోరం కన్వీనర్ ఎడమ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. విద్యార్థులు ప్రశ్నలకు సమాధానాలిచ్చారు.

▲ **హామీలు అమలు చేయాలి**

మానకొండూర్‌రూరల్: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ సీపీఎం నాయకులు సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. అనంతరం తహసీల్దార్ రాజుకు వినతిపత్రం అందజేశారు.